www.prajasakti.com
ప్రజాశక్తి
శనివారం 6 జనవరి 2024
5
అన్నమయ్య



'వెలుగు'లో ఇవిఎంలపై అవగాహన



ఇవిఎంలపై అవగాహన కల్పిస్తున్న సిబ్బంది

ప్రజాశక్తి-మదనపల్లి :మండలంలోని అమ్మచెరువుమిట్ట వెలుగు సంస్థలో ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషిన్ ద్వారా ఓటు ఎలా వేయాలో మున్సిపల్ అధికారులు అవగాహన కల్పించారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయ సిబ్బంది సహదేవ్, చంద్ర శేఖర్, శ్రీనివాసులు, శరత్ కుమార్‌రెడ్డి, వార్డు సౌకర్యాల కార్యదర్శి, హరి, వార్డు ప్రణాళిక కార్యదర్శి సోము ప్రతి దేశ పౌరుడు హక్కు ఓటు హక్కును ఎలా సద్వినియోగం చేసుకోవాలని, ఇవిఎం ద్వారా ఓటు ఎలా వేయాలో వివరించారు. తరువాత ఇవిఎంలో వేసిన ఓటు ఎలా లెక్కింప చేయాలో ప్రక్రియను డెమో ద్వారా 18 సంవత్సరాలు పైబడిన ప్రతి ఒక్కరికి తెలియజేశారు. అనంతరం వెలుగు వృద్ధాశ్రమంలోని వృద్ధులకు కూడా డెమో ద్వారా ఓటు హక్కు గురించి అర్థవంతంగా తెలియజేశారు. కార్యక్రమంలో వెలుగు కన్వీనర్ భాగ్యలక్ష్మి, వెలుగు ప్రిన్సిపల్ లీనాకుమారి, వెలుగు సిబ్బంది, వృద్ధులు పాల్గొన్నారు.

పథకాలను సద్వినియోగం చేసుకోవాలి : కలెక్టర్


లబ్ధిదారులకు మెగా చెక్కును అందజేస్తున్న కలెక్టర్ గిరీష

ప్రజాశక్తి-రాయచోటి

ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షమ పథకాలను అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ గిరీష అన్నారు. శుక్రవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నవరత్నాలు – ద్వైవార్షిక నగదు మంజూరు కింద అర్హులై ఉండి ఏ కారణం చేతనైనా లబ్ధి అందని వారికి లబ్ధి అందించడంలో భాగంగా బటన్ నొక్కి నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమ చేసే కార్యక్రమంల ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొన్నారు. కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి కలెక్టర్ గిరీష, డిఆర్‌డిఎ పీడీ సత్యనారాయణ, జిఎస్‌డబ్ల్యుఎస్‌ఒ మనోహర్ రాజు, డ్వామా పీడీ మద్దిలేటి, వివిధ సంక్షేమ శాఖల అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ గిరీష మాట్లాడుతూ జిల్లాలో అర్హులైన లబ్ధిదారులందరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని లబ్ధి పొందాలన్నారు. నవరత్నాలు–ద్వైవార్షిక నగదు మంజూరు కింద అర్హులైన వారందరికీ నగదు జమ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా అన్నమయ్య జిల్లాలో 15,802 మంది లబ్ధిదారులకు గాను రూ.615.93 కోట్ల లబ్ధి చేకూరడం జరిగిందన్నారు. ప్రభుత్వం అందించిన ఈ ఆర్థిక సహాయాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నారు. అర్హులై ఉండి ఏ కారణం చేతనైనా లబ్ధి అందని వారికి ప్రభుత్వం మరో అవకాశం కల్పిస్తూ అన్నమయ్య జిల్లాలో వైఎస్ఆర్ నేతన్న నేస్తం ద్వారా 26 మంది లబ్ధిదారులకు రూ.6.24 లక్షలు, వైయస్సార్ ఇబిసి నేస్తం ద్వారా 190 మందికి రూ.28.50 లక్షలు, జగనన్న చేదోడు ద్వారా 470 మందికి రూ.47.00 లక్షలు, జగనన్న అమ్మఒడి ద్వారా 2480 మందికి రూ.352.99 లక్షలు, వైయస్సార్ వాహన మిత్ర ద్వారా 155 మందికి రూ.22.30 లక్షలు, వైఎస్ఆర్ కళ్యాణమస్తు ద్వారా 62 మందికి రూ.53.90 లక్షలు, వైయస్సార్ కాపు నేస్తం ద్వారా 58 మందికి రూ.8.70 లక్షలు లబ్ధి చేకూరడం జరిగిందన్నారు.ఇందులో రైస్ కార్స్ 479 మందికి, ఆరోగ్యశ్రీ కార్డులు 2149 మందికి, హౌస్ సైట్ పట్టాలు 2923 మందికి, పెన్షన్ కార్డులు 3210 మందికి ఇవ్వడం జరిగిందన్నారు. జిల్లాలో నవరత్నాలు – ద్వైవార్షిక నగదు మంజూరు కింద అర్హులైన 15,802 మందికి రు.615.93 కోట్ల మెగా చెక్కును లబ్ధిదారులకు అందజేశారు.

ఆకులు కట్టుకుని కార్మికుల అర్ధనగ్న ప్రదర్శన

ప్రజాశక్తి – రాయచోటి టౌన్

ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను జగన్మోహన్‌రెడ్డి తక్షణం నెరవేర్చి మాట నిలబెట్టుకోవాలని మున్సిపల్ యూనియన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎం.చెన్నయ్య, సి.రాంబాబు డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా శుక్రవారం 11వ రోజు రాయచోటిలో మున్సిపల్ కార్మికులు స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు)పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సమ్మె నిర్వహించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద నుండి నడుము, మెడ చుట్టూ ఆకులు గడ్డి మోకులువేసుకుని అర్ధనగ్నంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి గత ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలైన కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ కార్మికుల ఉద్యోగాల పర్మినెంట్, పనికి తగ్గ వేతనంతోపాటు మున్సిపల్ రంగంలోని ఇంజినీరింగ్ కార్మికులకు రిస్క్, హెల్త్ అలవెన్స్, పబ్లిక్ హెల్త్ పరిధిలో పనిచేస్తున్న చెత్త తరలించే వాహన డ్రైవర్లు, అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ, మలేరియా, పార్కులలో పనిచేసే కార్మికులకు ఆక్యుపేషనల్ హెల్త్ అలవెన్స్, వాటర్ సప్లయ్, వర్క్ ఇన్‌స్పెక్టర్ అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ కార్మికులకు కార్మిక శాఖ ప్రతిపాదనల మేరకు జీతాల చెల్లింపు చేయాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నేతలు సిద్దయ్య, శిద్దముల్లు, అశోక్, రవికుమార్, వై.వెంకటరమణ, మంగమ్మ, రమణమ్మ పాల్గొన్నారు. **రాజంపేట అర్బన్ :** పారిశుధ్య కార్మికుల నిరవధిక సమ్మెలో భాగంగా పురపాలక కార్యాలయం వద్ద కార్మికులు వైష్ణవ నామాలు ధరించి గోవింద నామాలు ఉచ్చరిస్తూ గోవిందుడు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికి బుద్ధిని ప్రసాదించి తమ సమస్యలు పరిష్కరించాలని నిరసన తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు చిట్వేలి రవికుమార్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ ఓబయ్య, కార్మికులు లక్ష్మీదేవి, రమణ, ప్రసాద్, రమేష్ పాల్గొన్నారు.


రాయచోటి : ఆకులు చుట్టుకుని అర్ధనగ్న ప్రదర్శన చేస్తున్న కార్మికులు


రాజంపేట : నామాలు పెట్టుకుని నిరసన తెలుపుతున్న కార్మికులు

మెట్టుదిగని ప్రభుత్వం...
పట్టువదలని కార్మికులు

- ఎటు చూసినా చెత్తే
- కంపోస్ట్ యార్డుల్లా కాలనీలు
- దుర్వాసన భరించలేక అల్లాడుతున్న ప్రజలు
- ప్రయివేటు వ్యక్తులతో పనులు చేయించేందుకు అధికారుల కుట్ర
- అడ్డుకుంటున్న మున్సిపల్ కార్మికులు
- 11వ రోజూ కొనసాగిన సమ్మె



ప్రజాశక్తి-రాయచోటి టౌన్

అన్నమయ్య జిల్లా రాయచోటిలో ఎటు చూసినా చెత్తాచెదారమే కనిపిస్తుంది. పారిశుధ్యం పడకేసింది. ఎక్కడికక్కడ చెత్త పేరుకుపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. దోమలు విజృంభించి రోగాలు ప్రబలుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అవుట్ సోర్సింగ్, కాంట్రాక్టు పారిశుధ్య కార్మికులు తమ న్యాయమైన డిమాండ్లు సాధించాలని రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సమ్మెకు దిగడంతో ఎక్కడి చెత్త అక్కడే నిలిచి పోయింది. క్లాప్ వాహనాలు కూడా నిలిపివే యడంతో చెత్త సేకరణ పూర్తిగా చెత్త నిలిచిపోయాయి. దీంతో ప్రజలు తమ ఇళ్లలోని చెత్తను రోడ్లపైకి తెచ్చి పడేయడంతో ఎక్కడికక్కడ చెత్త కుప్పలుగా పేరు కుపోయింది. రాయ చోటి మున్సిపాలిటీ పరిధిలోని పారిశుధ్య కార్మికులు అవుట్ సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్నారు. ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి వైఎస్.జగన్మో హన్‌రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పాదయాత్ర చేస్తూ అధికా రంలోకి వస్తే కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ పారిశుధ్య కార్మికులను క్రమబద్ధీకరిస్తానని హామీ ఇచ్చారు. కార్మిక శాఖ ప్రతిపాదనల మేరకు జిఒఆర్‌టి నెంబర్ 30 ప్రకారం పంపు ఆపరేటర్లు, అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ వర్కర్స్, వర్క్ ఇన్స్పెక్టర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, బిల్ కలెక్టర్లు, స్ట్రీట్ లైటింగ్, టౌన్ ప్లానింగ్, ఆఫీసు నిర్వహణ కార్మికులకు వేతనాలు పెంచుతామని మూడేళ్లుగా హామీలతోనే సరిపె డుతున్నారని కార్మికులకు హెల్త్ అలవెన్స్ సదుపాయం కల్పిస్తానని హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చిన కూడా ఆచరణకు నోచుకోకపోవడంతో సిఐటియు పలుమార్లు ఈ విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లింది. అయినప్పటికీ ఎలాంటి స్పందన లేకపోవడంతో రాష్ట్ర వ్యాప్త సమ్మెకు పిలుపునిచ్చింది. రాయచోటి మున్సిపల్ పరిధిలో ఉన్న అవుట్ సోర్సింగ్ పారిశుధ్య కార్మికులు, సమ్మెకు దిగారు. దీని ప్రభావం పారిశుధ్య నిర్వహణపై పడింది. పారిశుధ్య కార్మికులు విధులకు హాజరుకాలేదు. పారిశుధ్య కార్మికులు సమ్మెకు దిగడంతో వీధుల్లో చెత్తకుప్పలు పెరిగిపోయాయి. క్లాప్ వాహనాలు కూడా నిలిచిపోవడంతో ప్రజలు తమ ఇళ్లలోని చెత్తను తీసుకొచ్చి రోడ్లపై పడేసి వెళ్లిపోతున్నారు. 11 రోజులుగా పోగైన చెత్తతో నగరంలో రోడ్లన్నీ చెత్తమయంగా మారాయి. ఎక్కడికక్కడ చెత్త కుప్పలుగా పేరుకుపోయి ఉండిపోవడంతో తీవ్ర దుర్వాసన వెదజల్లుతోంది. రోజుల తరబడి చెత్త కుప్పలను తరలించకపోవడంతో దోమలు స్వైరవిహారం చేస్తున్నాయి.

డిమాండ్లు పరిష్కరించేంత వరకూ సమ్మె


పారిశుధ్య కార్మికులకు పాదయాత్ర సమయంలో సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేసేంత వరకూ సమ్మె విరమించే ప్రసక్తే లేదు. అవుట్ సోర్సింగ్ కార్మికుల క్రమబద్ధీకరణ, సమాన పనికి సమాన వేతనం, పారిశుధ్య కార్మికులు మాదిరిగానే క్లాప్ వాహనాల డ్రైవర్లు, కార్మికులకు హెల్త్ అలవెన్సు చెల్లింపు వంటి డిమాండ్లను నెరవేర్చేంత వరకూ రాజీలేని పోరాటం చేస్తాం.



- అబ్బవరం రామాంజులు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి, రాయచోటి.

పనికి తగ్గ వేతనమివ్వాలి

కాలానికి అనుగుణంగా పెరిగిన ధరలను ఖర్చులను దృష్టిలో ఉంచుకొని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలి, నాడు ప్రతి పక్షంలో ఉన్న ప్రస్తుత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయాలి. లేకుంటే సమ్మెను కనసాగిస్తాం



- ఎం.చెన్నయ్య, మున్సిపల్ యూనియన్ ప్రధాన కార్యదర్శి, రాయచోటి.

ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటున్నాం

పారిశుధ్య కార్మికులు సమ్మెకు దిగడంతో ప్రజలకు ఇబ్బంది కలగకుండా ప్రత్యామ్నాయ చర్యలపై దృష్టిపెట్టాం. శాశ్వత పారిశుధ్య కార్మికులతో ప్రధాన రోడ్లను శుభ్రం చేయిస్తున్నాం. మున్సిపాలిటీకి చెందిన ఆటోలు, వీధుల్లోని చెత్తను యార్డుకు తరలిస్తున్నాం. క్లాప్ వాహనాలను ఇంటింటికీ పంపించి చెత్త సేకరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నాం. రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న సమ్మె కావడంతో పరిష్కారం కూడా ప్రభుత్వం స్థాయిలోనే జరగాల్సి ఉంది.



- సి.గంగా ప్రసాద్, మున్సిపల్ కమిషనర్, రాయచోటి.

నల్ల బెలూన్లతో అంగన్వాడీల నిరసన

- గుంజీలు తీస్తూ, సోది చెబుతూ, కబడ్డీ ఆడుతూ ఆందోళన
- 25వ రోజూ కొనసాగిన సమ్మె

తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలంటూ అన్నమయ్య జిల్లాలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు చేపట్టిన నిరవధిక సమ్మె శుక్రవారం నాటికి 25వ రోజుకు చేరుకుంది. జిల్లా వ్యాప్తంగా ఉన్న ఐసిడిఎస్, తహాశీల్దార్, ఎంపిడిఒ కార్యాలయాల ఎదుట అంగన్వాడీలు పెద్ద ఎత్తున ఆందోళనలు కొనసాగిస్తున్నారు. నల్ల బెలూన్లు ఎగురవేస్తూ, గుంజీలు తీస్తూ, సోది చెబుతూ, కబడ్డీ ఆడుతూ తమ నిరసనను తెలియజేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అంగన్వాడీలు మాత్రం సమస్యలు పరిష్కారమయ్యే వరకూ సమ్మె విరమించేది లేదంటూ నినాదాలు చేశారు. అంగన్వాడీల సమ్మెకు పార్టీలు, ప్రజలు, ప్రజా సంఘాల నుంచి సంపూర్ణ మద్దతు లభిస్తోంది.

ప్రజాశక్తి-మదనపల్లి

స్థానిక ఐసిడిఎస్ కార్యాలయం వద్ద శుక్రవారం 25రోజు నల్లబెలూన్లతో నిరసన కార్యక్రమాన్ని అంగన్వాడీ కార్యకర్తలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు మధురవాణి, రాజేశ్వరి మాట్లాడుతూ 25 రోజులుగా అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం నిరవధిక సమ్మెను నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో గౌరీ, కరుణ, స్వారూపా, భూకైలేశ్వరి, అమ్మాజీ, విజయ, అఖిరున్నిసా, భాగ్య, గీతా సుజాని, శ్రీవాణి, ఈశ్వరి,అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు. **టిడిపి నాయకుల సంఘీభావం :** అంగన్వాడీలు చేస్తున్న సమ్మెకు తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంట్ అధికార ప్రతినిధి ఆర్జె వెంకటేష్ సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ కార్యకర్తల సమ్మె చేస్తుంటే చీమకుట్టినట్టైనా లేని జగన్ సర్కార్ పతనమయ్యే రోజులు ఎంతో దూరంలో లేదని తెలిపారు. కార్యక్రమంలో అన్వర్‌బాషా, బద్దిల రాజన్న, మాజీ సర్పంచ్ లక్ష్మన్న, గండికోట గణేష్ పాల్గొన్నారు. **రాయచోటి టౌన్ :** సమస్యలు పరిష్కరించేంత వరకూ సమ్మె ఆపే ప్రసక్తే లేదని అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దొమ్మరాజు భాగ్యలక్ష్మి, ఐఎఫ్‌టియు జిల్లా నాయకులు ఎస్.మస్రూన్ బీ, అధ్యక్షులు వి.సిద్ధమ్మ పేర్కొన్నారు. జగన్‌కు ఓటేసి తప్పు చేశామంటూ చెంపలేసుకుని గుంజీలు తీస్తూ నిరసన తెలిపారు. కార్యక్రమంలో యూనియన్ లీడర్లు విజయ, అరుణ, పావని, ఖాజాబి, సుమలత, పద్మజ, లక్ష్మీదేవి, విజయమ్మ, రామంజులమ్మ, ప్రవీణ, సబీనా, రమీజా, ఇందిరమ్మ, పద్మజ, శంకరమ్మ, మంజుల, భూదేవి, సురేఖ పాల్గొన్నారు. **బి.కొత్తకోట :** సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీ సమస్యల పరిష్కారం కోసం ఐసిడిఎస్ కార్యాలయం ఎదుట సోది చెబుతూ, కబడ్డీ ఆడుత నిరసనలను తెలియజేశారు. **లక్కిరెడ్డిపల్లి :** లక్కిరెడ్డిపల్లి మహిళా శిశు సంక్షేమ ప్రాజెక్టు కార్యాలయం వద్ద అంగన్వాడీలు బ్లాక్ బెలూన్లతో నిరసన చేపట్టారు. కార్యక్రమంలో ప్రాజెక్ట్ అధ్యక్షులు సుకుమారి, ప్రాజెక్టు కార్యదర్శి ఓబులమ్మ, సెక్టార్ లీడర్లు, లక్కిరెడ్డిపల్లి, గాలివీడు, రామాపురం మండలాలకు చెందిన అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.


మదనపల్లె : నల్ల బెలూన్లతో నిరసన తెలుపుతున్న అంగన్వాడీలు


బి.కొత్తకోట : సోది చెబుతూ నిరసన తెలుపుతున్న అంగన్వాడీలు


రాయచోటి : గుంజీలు తీస్తూ నిరసన తెలుపుతున్న అంగన్వాడీలు

పాలకొండ్రాయుడిని కలిసిన 'ద్వారక'

ప్రజాశక్తి-రాయచోటి

టిడిపి సీనియర్ నాయకులు, రాజంపేట మాజీ ఎంపీ సుగవాసి పాలకొండ్రాయుడును మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమక్షంలో పార్టీలో చేరిన మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారక నాథ్‌రెడ్డి శుక్రవారం మధ్యాహ్నం ఆయన స్వగృహానికి వెళ్లి కలిశారు. అనంతరం జిల్లా పరిషత్ మాజీ చైర్మన్, టిడిపి రాజంపేట పార్లమెంట్ అభ్యర్థి బాలసుబ్రహ్మణ్యంను కలిసి సన్మానించారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై చర్చించారు.


పాలకొండ్రాయుడిని సన్మానిస్తున్న ద్వారక

చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు

ప్రజాశక్తి-పీలేరు

పల్లెల్లో చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవని పీలేరు అర్బన్ సీఐ మోహన్ రెడ్డి తెలిపారు. శుక్రవారం పీలేరు మండలంలోని యర్రగుంటపల్లె పంచాయతీ, నెట్టిబండ కాలనీలో శాంతి భద్రతలపై సిఐ గ్రామస్తులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో రానున్న సంక్రాంతి పండుగ, ఎన్నికలు సమీస్తున్న నేపథ్యంలో ప్రజలెవరూ జూదం, కోడిపందాలు, ఘర్షణలు, సారా తయారీ, సారా విక్రయాలు, తదితర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడవద్దని, అలా పాల్పడితే అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ ప్రశాంత జీవనం సాగించాలని, ఆనందోత్సాహల మధ్య సంక్రాంతి వేడుకలను జరుపుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపిటిసి అమరనాథ రెడ్డి, గ్రామస్తులు పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధిపై చర్చకు సిద్ధం :'బత్యాల'

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

రాజంపేట నియోజకవర్గంలో ఎమ్మెల్యే మేడా మల్లిఖార్జునరెడ్డి చేసిన అభివృద్ధిపై ఎప్పుడైనా ఓపెన్ డిబేట్‌కు సిద్ధమని టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్యాల చెంగలరాయుడు సవాల్ విసిరారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మల్లికార్జునరెడ్డి వ్యక్తిగతంగా సౌమ్యుడని, అందులో ఎటువంటి సందేహం లేదన్నారు. తాను మేడాను వ్యక్తిగతంగా విమర్శించలేదని, తమ అధినేత ఇష్టానుసారం టిడిపిలోకి వస్తే ఆహ్వానిస్తామని చెప్పినట్లు వివరించారు. తనను వలస పక్షి అని సంబోధించడం సభ్యత కాదని, తాను రాజంపేటలో ఇల్లు కొనుగోలు చేసి కాపురం ఉంటున్నానని గుర్తు చేశారు. రాజంపేట ఎమ్మెల్యేగా గెలిచిన మేడా తిరుపతిలో ఉంటూ రాజంపేటకు వలస పక్షిలా వచ్చి వెళుతూ తమలాంటి వారిని విమర్శించడం హాస్యాస్పదమన్నారు. రాజంపేటను కాదని రాయచోటిని జిల్లా కేంద్రంగా ప్రకటించినప్పుడు మేడా తన పదవికి రాజీనామా చేసి ఉంటే చరిత్రలో హీరోగా నిలిచిపోయేవాడని అన్నారు. మేడా వలన తెగిపోయిన అన్నమయ్య ప్రాజెక్టు ఎప్పటి లోపల పూర్తి చేస్తావని, చేతగానితనం వల్ల మదనపల్లికి తరలి వెళ్లిన వైద్య కళాశాలను రాజంపేటకు ఎప్పుడు తీసుకొస్తావని, పించా డ్యామ్ ఎప్పటి లోపల పూర్తి చేస్తావని పాత్రికేయుల సమావేశంలో మేడా పై ఫైర్ అయ్యారు. వ్యక్తిగత విమర్శలకు తాను దూరమని, ఈ నాలుగున్నరేళ్లలో రాజంపేట నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిపై డిబేట్ పెట్టుకుంటే సాక్షాలతో సహా నిరూపిస్తానని సవాల్ విసిరారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, పదాధికారులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులుగా ఇస్మాయిల్

ప్రజాశక్తి-రాయచోటి

కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులుగా పెద్దమండెం మండలం కలిచర్ల గ్రామానికి చెందిన ఎస్.ఇస్మాయిల్‌ను రాష్ట్ర అధ్యక్షులు గిడుగు రుద్రరాజు ఉత్తర్వులు మేరకు డిసిసి అధ్యక్షుడు షేక్ అల్లాబకష్ శుక్రవారం నియమించారు. జిల్లా పార్టీ కార్యాలయంలో నియామక పత్రాన్ని అందుకున్న ఇస్మాయిల్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగుతూ పార్టీ బలోపేతానికి విశేష కృషి చేసిన నన్ను గుర్తించడంతో ఈ పదవి లభించిందని పేర్కొన్నారు. తన నియామకానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నరెడ్డి తులసిరెడ్డి, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జంగా గౌతమ్, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు షేక్ అల్లాబకష్‌లకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. తనపై నమ్మకంతో ఇచ్చిన ఈ పదవికి ఎటువంటి విమర్శలు లేకుండా భవిష్యత్తులో పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమంలో రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గం నాయకులు సింగం రామకృష్ణారెడ్డి, రాష్ట్ర మైనార్టీ ఉపాధ్యక్షులు మహమ్మద్ రఫీ, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు చెన్న కృష్ణ, జిల్లా సెక్రెటరీ బషీర్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

హార్సిలీహిల్స్‌లో పటిష్ట నిఘా అమలు : గిరీష


అభివృద్ధి పనులు పరిశీలిస్తున్న కలెక్టర్ గిరీష

ప్రజాశక్తి-బి.కొత్తకోట

ప్రకృతి పరంగా సహజమైన ఆహ్లాదాన్ని పంచే హార్సిలీహిల్స్‌లో పరిసరాల పరిశుభ్రత, నిఘాను పటిష్టంగా అమలు చేయాలని కలెక్టర్ గిరీష సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం హార్సిలీహిల్స్‌ను కలెక్టరు ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కొత్తగా అభివృద్ధి పరిచిన టౌన్‌షిప్ కమిటీ కార్యాలయాన్ని, గాలి కోతకు గురైన రాయి వద్ద ఏర్పాటు చేసిన విద్యుత్ దీపాలను కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం హిల్స్‌పై రెవెన్యూ భవన్ అభివృద్ధి మరమ్మతు పనులను ప్రగతిని పరిశీలించారు. అంతకుముందుగా హార్సిలీహిల్స్ పైకి వెళ్ళే రహదారి ప్రారంభంలో సర్కిల్ ఏర్పాటుకు ప్రతిపాదనలు రూపొందించాలని, హార్సిలీహిల్స్ నేమ్ బోర్డును అందరికీ కనపడేలాగున అభివృద్ధి పరిచి లైటింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. హిల్స్‌పైకి వెళ్లే దారిలో ఉన్న తిరుమల శ్రీవారి పాదాలు వద్ద కలెక్టరు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా హార్సిలీహిల్స్‌లో పారిశుధ్యాన్ని మెరుగుపరచాలని, నిఘా నిమిత్తం సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పర్యాటక ప్రాంతంగా అభివృద్ధికి వివిధ అంశాలలో తీసుకోవలసిన చర్యలపై అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. కార్యక్రమంలో మదనపల్లి ఆర్‌డిఒ మురళి, ట్రైనీ డిఎస్‌పి ప్రశాంత్, తహశీల్దారు రఫీక్ అహ్మద్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి-మదనపల్లి

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే నవాజ్‌బాషా, కలెక్టర్ గిరీష అన్నారు. స్థానిక జడ్పీ హైస్కూల్లో వైయస్సార్ పెన్షన్ కానుక కింద పెంచిన పింఛన్లను, కొత్త పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ పేద అట్టడుగు వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా సచివాలయ వ్యవస్థ ద్వారా పారదర్శకంగా ప్రజల ఇంటి వద్దకే సంక్షేమ లబ్ధి అందుతోంది. కార్యాలయాల చుట్టూ తిరిగే పని లేకుండా 90 శాతం పథకాలు సచివాలయ ద్వారా అమలవుతున్నాయి. జగనన్న ఆరోగ్య సురక్ష జగనన్నకు చెబుదాం కార్యక్రమాల అమలు కొరకు జిల్లాలో ప్రతి ఇంటికి వెళ్లడం జరిగిందన్నారు. వైద్య సేవలు అవసరమైన వారిని గుర్తించడంతోపాటు దాదాపు 2.50 లక్షల ఇళ్లకు అవసరమైన సర్టిఫికెట్లు ఇవ్వడం జరిగిందన్నారు. నాడు నేడు కార్యక్రమం కింద జిల్లాలో 3 వేల పాఠశాలలను అభివృద్ధి చేశాం. ప్రతి పేదవాడి పిల్లలు బాగా చదవాలనే ముఖ్యమంత్రి ఆశయం. ప్రజలందరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. సంక్షేమ పథకాల అమలులో దేశంలోనే చరిత్ర సృష్టించిన ఘనత ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు. ప్రతి పేదవాడి జీవితాల్లో ముఖ్యమంత్రి వెలుగులు నింపారు. అనంతరం వైయస్సార్ పెన్షన్ కానుక కింద మదనపల్లి పట్టణ పరిధిలోని 11304 మంది లబ్ధిదారులకు రూ.3,41,80,000లు, గ్రామీణ ప్రాంతంలోని 14166 మంది లబ్ధిదారులకు రూ.4.12కోట్ల విలువైన మెగా చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో ఏపీ మినరల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్పర్సన్ షమీమ్ అస్లాం, స్టేట్ డైరెక్టర్ ఆనంద సాగర్, మున్సిపల్ వైస్ చైర్మన్లు జింకా చలపతి, నూర్ ఆజాం, ఎంపిపి చందన రెడ్డమ్మ, ఆర్డీవో మురళి, డిఆర్‌డిఎ పీడీ సత్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ ప్రమీల, తహాశీల్దారు మహబూబ్ చాంద్, ఎంపిడిఒ, మున్సిపల్ కౌన్సిలర్లు, సచివాలయ సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.


నిరసన చేస్తున్న ఆటో కార్మికులు

ఆర్‌టిసి బస్సుల్లో ఉచిత ప్రయాణాలొద్దు

- ఆటో యూనియన్ జెఎసి ఆధ్వర్యంలో నిరసన

ప్రజాశక్తి-బి.కొత్తకోట

మహిళలందరికీ ఆర్‌టిసి బస్సుల్లో ఉచిత ప్రయాణ పథకాన్ని ప్రవేశపెట్టి పది లక్షల మంది ఆటో కార్మికుల కడుపు కొట్టకూడదని పాలక, ప్రతిపక్ష పార్టీలకు మదనపల్లి డివిజన్ ఆటో వర్కర్స్ యూనియన్ల జాయింట్ యాక్షన్ కమిటీ విజ్ఞప్తి చేశారు. మదనపల్లె డివిజన్‌లో అన్ని ప్రాంతాలలోని ఆటో కార్మికులను చైతన్య పరిచేందుకు జెఎసి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రచార జాత కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఉదయం బి.కొత్తకోట పట్టణానికి చేరుకుని స్థానిక దిగువ బస్టాండ్, పిటిఎం రోడ్‌లోని ఆటో కార్మికులతో సమావేశాలు నిర్వహించి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమానికి ఎఐటియుసి మండల నాయకులు జి.రఘునాథ్, ఎస్.తంబయ్యశెట్టి, ఎస్.ఖాదర్‌బాషాలు తమ సంపూర్ణ మద్దతును తెలిపారు. ఈ సందర్భంగా జెఎసి నాయకులు వి.శ్రీరాములు, యస్.రెడ్డిబాషా, ఎం.రెడ్డప్ప, ఎస్.గంగులప్పలు మాట్లాడుతూ పక్క రాష్ట్రాలైన కర్నాటక, తెలంగాణ రాష్ట్రాలలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఆర్‌టిసి బస్సుల్లో ఉచిత బస్సు ప్రయాణాన్ని కల్పించిందని వారిని చూసి మన రాష్ట్రంలో కూడా అమలు చేయవద్దని కోరారు. ప్రయాణికులను సకాలంలో తమ గమ్యస్థానాలకు తరలించడంలో, రోగులను ఆస్పత్రులకు తరలించడంలో ప్రధాన పాత్ర పోషించేది ఆటో రంగమేనని, కరోనా సమయంలో కూడా ప్రాణాలను సైతం పణంగా పెట్టి సేవలందించిందని అన్నారు. లక్షల కుటుంబాల జీవనోపాధిగా నడుస్తున్న ఆటో రంగాన్ని కుప్పకూల్చి కార్మికులను రోడ్డుపాలు చేయడానికి రాజకీయ పార్టీలు పూనుకోవడం తగదని అన్నారు. ఆటో కార్మికుల కడుపు కొట్టే పథకాలు తీసుకువచ్చే ఏ రాజకీయ పార్టీనైనా రాబోయే ఎన్నికల్లో వ్యతిరేకంగా పనిచేస్తామని హెచ్చరించారు.


రోడ్డును శుభ్రం చేస్తున్న ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

పచ్చదనం, పరిశుభ్రతపై అవగాహన

ప్రజాశక్తి-వీరబల్లి

ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్ యూనిట్ వన్ ఆధ్వర్యంలో గ్రామాల్లో పచ్చదనం, పరిశుభ్రత పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జూనియర్ కాలేజ్ ప్రిన్సిపల్ రఘురామయ్య అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని నీలావాండ్లపల్లి, పిచ్చుకుంటపల్లిలో రోడ్లకు ఇరువైపుల ఉన్న కంపచెట్లను జూనియర్ కాలేజ్ ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రాం వన్ విద్యార్థులు కంపచెట్లను తొలగించారు. మట్టితో కూడుకున్న రోడ్డును శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ మల్లీశ్వరి పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పల్లె ప్రకృతి వనాల్లో పిచ్చి మొక్కలు లేకుండా పరిశుభ్రంగా ఉంచాలని, మొక్కలు లేని ప్రాంతాల్లో మొక్కలు నాటి వాటిని గ్రామస్తులు సంరక్షించాలన్నారు. పరిసరాల్లో నీరు నిల్వకుండా చూడాలని, ఈగలు, దోమలు వ్యాప్తి చెందకుండా చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ శ్యాంసుందర్ రెడ్డి, భాస్కర్,అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.


పతకాలు సాధించిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

గురుకుల విద్యార్థులకు బంగారు పతకాలు

ప్రజాశక్తి-రామాపురం

రంగోత్సవంలో భాగంగా ముంబయిలో జరిగిన నేషనల్ డ్రాయింగ్ కాంపిటీషన్‌లో డాక్టర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల నుంచి 20 మంది విద్యార్థులకు బంగారు పతకాలు సాధించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ వి.వి. ప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేషనల్ డ్రాయింగ్ కాంపిటీషన్‌లో తమ పాఠశాల నుంచి 40 మంది విద్యార్థులు పాల్గొనగా అందులో 20 మంది విద్యార్థులు పతకాలు, ప్రశంసా పత్రాలు పొందారని హర్షం వ్యక్తం చేశారు. ఆర్ట్ మాస్టర్ ఆనందరాజును అభినందించారు.

సర్పంచ్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే

ప్రజాశక్తి-రామాపురం

మండలంలోని కల్పనాయుని చెరువు మాజీ సర్పంచ్ వెంకట సుబ్బారెడ్డి ఇటీవల గుండెకు శస్త్ర చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. శుక్రవారం కల్పనాయుని చెరువులో వెంకటసుబ్బారెడ్డిని ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి పరామర్శించి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.- త్వరితగతిన పూర్తిగా కోలుకొని ఆరోగ్యంగా ఆకాంక్షించారు. పరామర్శించిన వారిలో సర్పంచ్ వెంకట్రామిరెడ్డి, సీనియర్ నాయకులు పప్పిరెడ్డి మహేశ్వరరెడ్డి, డైరెక్టర్ హుసేనయ్య, నారాయణరెడ్డి, చెన్నారెడ్డి,రామచంద్రా రెడ్డి,ఈశ్వర్ రెడ్డి,వెంకట రమణ,రామయ్య,రమేష్ ఉన్నారు.


ద్వారకనాథ్‌రెడ్డితో టిడిపి నాయకులు

గడికోట ద్వారకనాథ్‌రెడ్డికి అభినందనల వెల్లువ

ప్రజాశక్తి-రామాపురం

అమరావతిలోని టిడిపి కేంద్ర పార్టీ కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు సమక్షంలో టిడిపిలో చేరిన మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథ్‌రెడ్డి శుక్రవారం మండలంలోని తన స్వగృహం చేరుకున్నారు. ఈ సందర్భంగా రాయచోటి నియోజకవర్గ వ్యాప్తంగా టిడిపి నాయుకులు, కార్యకర్తలు, ద్వారకనాథ్‌రెడ్డికి స్వాగతం పలికి అభినందనలు తెలిపారు. నియోజకవర్గంలో టిడిపికి మరింత బలం చేకూరిందని హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రాజంపేట పార్లమెంట్ టిడిపి ఉపాధ్యక్షులు రవీంద్రబాబు, మాజీ జడ్‌పిటిసి నాగసుబ్బారెడ్డి. అనుంపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి, మాజీ ఎంపిపి ప్రభాకర్ నాయుడు, రామాపురం మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు అయోధ్యపురం భూషణ్ రెడ్డి, రామాంజనేయరెడ్డిలు పాల్గొన్నారు.

'జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు వరం'

ప్రజాశక్తి-కలికిరి

జగనన్న ఆరోగ్య సురక్ష పేదలకు వరంలాంటిందని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వైఎస్‌ఆర్ ఆరోగ్యశ్రీ కార్య నిర్వాహక అధికారి డికె.బాలాజీ అన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష రెండవ విడత అమలు పరిశీలనలో భాగంగా మండలంలోని మేడికుర్తి పిహెచ్‌సి పరిధిలో కలికిరి-1 సచివాలయంలో నిర్వహిస్తున్న ఆరోగ్య సురక్ష కార్యక్రమమును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆయన క్యాంప్ నిర్వహణ, రిజిస్ట్రేషన్ కౌంటర్‌ను సందర్శించి రిజిస్ట్రేషన్ ఎలా చేస్తున్నారు, కేస్‌షీట్ డౌన్‌లోడ్ ఎలా జరుగుతుంది, స్పెషలిస్ట్ డాక్టర్లు ఎంతమంది హాజరయ్యారో పరిశీలించారు. యాప్‌లో ఏవైనా సాంకేతిక సమస్యలు ఉన్నాయా అని ఆరోగ్యమిత్ర, ఎఎన్ఎంలను అడిగి తెలుసుకున్నారు. కంటివెలుగు కార్యక్రమంలో లబ్ధిదారులకు కంటి అద్దాల పంపిణీని యాప్‌లో పరిశీలించారు. డ్రగ్ కౌంటర్‌ను, ల్యాబ్ పరిశీలించి ప్రోటోకాల్ ప్రకారం అన్ని మందులు ఉన్నాయా, పరీక్షలు అన్నీ చేస్తున్నారా అని విచారించి లబ్ధిదారులను అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం నూతన ఆరోగ్య శ్రీ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికా రులు మెమెంటో తోను అందించి దుశ్శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో డిఎంహెచ్‌ఒ డాక్టర్ కొండయ్య, డి.సి.డాక్టర్ లోకవర్ధన్, ఎంపిడిఒ గంగయ్య, మెడికుర్తి వైద్యులు డాక్టర్ చిన్నరెడ్డెప్ప, స్పెషలిస్ట్ వైద్యులు డాక్టర్ జాకీర్, డాక్టర్ సోమశేఖర్, హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్ రఫీ, టీమ్ లీడర్ జాకాహుల్లా, జడ్‌పిటిసి పద్మజ, ఎంపిపి నూర్జహాన్, వైద్యసిబ్బంది పాల్గొన్నారు. **వాల్మీకిపురం:** ప్రజారోగ్యానికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత నిస్తుందని, ఇంటి వద్దకే వైద్య సేవలు అందజే స్తుందని వైఎస్‌ఆర్‌సిపి మండల ఉప సర్పంచ్ శేఖర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో రెండవ విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారు. వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ శ్రీధర్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. **కలకడ:** మండలంలోని ఎనుగొండపాలెం పంచాయతీ జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ఎంపిపి శ్రీదేవి రవికుమార్, ఎంపిడిఒ పరమేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో వైద్యసేవలు అందించినట్లు డాక్టర్ జవహర్‌బాబు తెలిపారు. సుమారు 312 మంది రోగులను పరీక్షించి మందులను అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపిటిసి ఈశ్వరయ్య, మండల సచివాలయం కన్వీనర్ మోహన్ రాజానాయుడు, ఎంపి హెచ్‌ఒ జయరామయ్య, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు. **పీలేరు:** కెవిపల్లి మండలం, తువ్వపల్లిలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష


కలికిరి: ఆరోగ్య సురక్ష కేంద్రంలో వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న బాలాజీ

కార్యక్రమాన్ని డాక్టర్ వైఎస్‌ఆర్ ఆరోగ్యశ్రీ కార్యనిర్వాహణాధికారి డికె బాలాజీ తనిఖీ చేశారు. వైద్య శిబిరానికి ప్రజలు అధిక సంఖ్యలో హాజరై వైద్య సేవలు పొందడం పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం క్యాంప్‌లో ఏర్పాట్లను పరిశీలించారు. కార్యక్రమంలో డిఎంహెచ్‌ఒ డాక్టర్ కొండయ్య, ఆరోగ్యశ్రీ జిల్లా సమన్వయకర్త డాక్టర్ లోకవర్ధన్, డిఐఒ డాక్టర్ ఉషశ్రీ, వైద్యులు డాక్టర్ పావని గౌరి, డాక్టర్ హరి, ఎంపిడిఒ ఉపేంద్ర, హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్ రఫీ, టీమ్ లీడర్ జాకాహుల్లా, వైసిపి నాయకులు గజ్జల శీనరెడ్డి, ఆనందరెడ్డి, ఆరోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు. **నిమ్మనపల్లి:** మండలంలోని రెడ్డివారిపల్లి సచివాలయం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సర్పంచ్ రెడ్డమ్మ నరేంద్రరెడ్డి, వైసిపి నాయకులు నరేంద్రరెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ రామమోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రమేష్‌బాబు, ఎంపిడిఒ శేషగిరిరావు ప్రారంభించారు. 301 మంది జగనన్న ఆరోగ్య సురక్షలో వైద్య పరీక్షలు చేయించుకోగా, అందులో 82 మందికి ల్యాబ్ పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ ప్రత్యూష, డాక్టర్ రామానుజులు, డాక్టర్ మహతి, పంచాయతీ కార్యదర్శి మోహన్, ఎర్రమల్లయ్య నాయుడు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు. **తంబళ్లపల్లి:** జగనన్న ఆరోగ్య సురక్షను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్‌లు శ్యామలమ్మ, జ్యోతి, ఎంపిటిసి మహేష్‌లు పేర్కొన్నారు. శుక్రవారం కన్నెమడుగు ఆరోగ్య ఉప కేంద్రంలో రెండవ విడత జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ మునికుమార్, డాక్టర్ తేజశ్రీ, ఎంపిడిఒ సురేంద్రనాథ్, ఆశ కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

అర్హులందరికీ పింఛన్లు :'చింతల'

ప్రజాశక్తి-వాల్మీకిపురం

అర్హులందరికీ పింఛన్లను అందిస్తున్న ఘనత సీఎం జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందని ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో కొత్తగా మంజూరైన 104 పింఛన్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింతల మాట్లాడుతూ అవ్వా తాత మదిలో ఆనందాన్ని నింపేలా సిఎం జగన్ పింఛన్ మొత్తాన్ని పెంచారన్నారు. ప్రజా సంకల్ప యాత్రలో పేదలు, వృద్ధులు, వితంతువుల కష్టాలు నేరుగా చూసి పింఛన్‌ను రూ.3వేలకు వరకు పెంచుతానని ఇచ్చిన హామీని నూతన సంవత్సరం కానుకగా అందించారని అన్నారు. కార్యక్రమంలో జడ్‌పిటిసి నిర్మల, సర్పంచ్ గంగులమ్మ, నాయకులు నీళ్లభాస్కర్, కేశవరెడ్డి, అబ్దుల్ కలీమ్, శ్రీధర్‌రాయల్, మహబూబ్‌బాషా, నరసింహులు, నరసింహులు, వెంకట్రమణ, కిరణ్ కుమార్, రవి, షాహెద్, లక్ష్మినారాయణరెడ్డి, ఫారుఖ్, మస్తాన్, సైపుల్లా, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు, ప్రజలు పాల్గొన్నారు. **రైల్వేకోడూరు :** స్థానిక తహశీల్దార్ కార్యాలయ సమావేశ మందిరంలో పింఛన్ల పెంపు, నూతనంగా మంజూరైన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు పాల్గొన్నారు. మండలంలో సుమారు 11 వేలకుపైగా పెన్షన్ దారులకు రూ.10కోట్లు పంపిణీ చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ సుకుమార్‌రెడ్డి, ఎపి టూరిజం డైరెక్టర్లు వత్తలూరు సాయికిషోర్‌రెడ్డి, మందల నాగేంద్ర, మార్కెట్ కమిటీ చైర్మన్ సుబ్బ రామరాజు, ఉప సర్పంచ్ తోటశివసాయి, పట్టణ కన్వీనర్ రమేష్, కో-ఆప్షన్ సభ్యులు అన్వర్, ముస్లిం మైనార్టీ డైరెక్టర్ ముజీబ్, ఎంపిడిఒ జాషువా, సర్పంచ్‌లు దార్ల చంద్రశేఖర్, రామకృష్ణ, వినోద్ పాల్గొన్నారు.**పుల్లంపేటలో..** మండల కేంద్రంలోని ఎంపిడిఒ సభా భవనంలో ప్రభుత్వ విప్ కొరముట్ల శ్రీనివాసులు, సీనియర్ నాయకులు కొల్లం గంగిరెడ్డి ఆధ్వర్యంలో పెరిగిన పింఛన్లను లబ్ధిదారులకు అందించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ సయ్యద్ ముస్తాక్, మండల సచివాలయాల కన్వీనర్ నాగిరెడ్డి హరినాథరెడ్డి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ నవీన్ కుమార్, ఎపి టూరిజం డైరెక్టర్ సాయి కిషోర్‌రెడ్డి, ఎస్‌సి ఫైనాన్స్ డైరెక్టర్ శ్రీనివాసులు, స్థానిక సర్పంచ్ ఆకేపాటి శ్రీనివాసులు రెడ్డి, వైస్ ఎంపిపి జయశంకర్, దలవాయిపల్లి మాజీ సర్పంచ్ మల్లికార్జునరెడ్డి, కుమార్‌రెడ్డి, ఎంపిడిఒ రఘురాం, పంచాయతీ కార్యదర్శి వేమయ్య పాల్గొన్నారు. **బి.కొత్తకోట:** మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన నూతన పింఛన్లు పంపిణీ కార్యక్ర


గాలివీడు: పింఛన్ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి

మంలో ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి పాల్గొన్నారు. పెంచిన పింఛన్‌ను నగర పంచాయతీ కమిషనర్ పి.ఆర్. మనోహర్, వైసిపి జిల్లా ఉపాధ్యక్షుడు ఖలీల్‌అహ్మద్, ఎంపిడిఒ శంకర య్యలతో కలిసి లబ్ధి దారులకు పంపిణీ చేశారు.వైసిపి మండల అధ్యక్షుడు ప్రదీప్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు సిఆర్ చిన్నికృష్ణ, ఎంలోలు రెడ్డిశేఖర్, భువ నేశ్వరచారి, ప్రభుత్వ ఆసుపత్రి కమిటీ డైరెక్టర్ కంచి కల్యాణ్‌కుమార్‌రెడ్డి, జడ్‌పిటిసి రామచంద్ర యాదవ్, ఎంపిటిసిలు రామసుబ్బారెడ్డి, సుబ్బయ్య నాయుడు, సర్పంచ్‌లు ఆదెప్పగౌడ్ పాల్గొన్నారు. **గాలివీడు :** స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో పెన్షన్ కానుక పంపిణీ కార్యక్ర మంలో ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్‌ను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపిపి జల్లా పద్మావతి, వైస్ ఎంపిపి-1 మిట్టపల్లి యదు భుషణ్‌రెడ్డి , వైస్ ఎంపిపి-2 గాలి శ్రీనివాసులు, సర్పంచ్‌లు మిట్టపల్లి అరుణమ్మ, ఉమాపతిరెడ్డి, కేశవరెడ్డి, మాజీ వైస్ ఎంపిపి రమేష్ రెడ్డి, మైనార్టీ నాయకుడు ఎస్‌కె. ఖాదర్ మోదీన్, ఎంపిడిఒ శేఖర్‌నాయక్, వెంకటాద్రి, పరశురాం, ఎంపిటిసిలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు. **చిన్నమండెం:** మండల కేంద్రంలోని ఎఆర్ కల్యాణమండపంలో పింఛన్‌పెంపు, నూతనంగా మంజూరైన పింఛన్లను జడ్‌పి మాజీ వైస్ చైర్మన్ దేవనాథరెడ్డితో కలిసి ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి పంపిణీ చేశారు.అర్హులందరికీ పింఛన్‌ను వర్తింప చేస్తామన్నారు.ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం పింఛన్ల పెంచిన మాట నిలుపుకున్నారని అన్నారు. కార్య క్రమం లో సింగిల్ విండో అధ్యక్షుడు గోవర్ధన్‌రెడ్డి, ఎంపిడిఒ దివ్య, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ప్రజలు పాల్గొన్నారు.

విద్యార్థులు ఆత్మస్థైర్యంతో ముందుకెళ్లాలి : జడ్జి


విద్యార్థులతో సమస్యలు అడిగి తెలుసుకుంటున్న జడ్జి కె.లత

ప్రజాశక్తి-నందలూరు

విద్యార్థులు ఆత్మస్థైర్యంతో ఉండాలని, ఎటువంటి సమస్యలు వచ్చినా ధైర్యంగా ఎదుర్కోవాలని క్షణికావేశంలో తీసుకున్న నిర్ణయాలు జీవితాన్ని నాశనం చేస్తాయని జూనియర్ సివిల్ జడ్జి కె.లత అన్నారు. సోమవారం మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో న్యాయవిజ్ఞాన సదస్సును నిర్వహించారు. ప్రతి ఒక్క విద్యార్థి క్రమశిక్షణ అలవర్చుకోవాలని, విద్యార్థి దశ అత్యంత కీలకమైనదని తెలిపారు. యువత ఆకర్షణకు లోను కాకుండా సన్మార్గంలో నడవాలని తెలిపారు. తల్లిదండ్రులు, గురువులు చెప్పిన మాటలు వినాలని వారు చెప్పినవి క్రమశిక్షణ అలవర్చుకోవాలని సూచించారు. సెల్‌ఫోన్లను వాడరాదని, వాట్సాప్, చాటింగ్, ఆన్‌లైన్ చాటింగ్, చేస్తే నేరాలు కొనితెచ్చుకున్న వారు అవుతారని అన్నారు. ప్రతి ఒక్క విద్యార్థి సేఫ్ ఎన్విరా న్మెంట్ లో సేఫ్ హాండ్స్‌లో ఉంటూ బాగా చదువుకొని అనుకున్న లక్ష్యాలను అధిరోహించాలని పేర్కొన్నారు. వసతి గృహంలో సదుపాయాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. భోజనశాలను పరిశీలించగా తాజా కూరగాయలు, గుడ్లు కాంట్రాక్టర్ అందజేయడం లేదని తెలుసుకొని అసహనం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎస్ఐ అబ్దుల్‌జహీర్, కోర్టు కానిస్టేబుళ్లు, సిబ్బంది, పిఎల్‌వి సిబ్బంది పాల్గొన్నారు.


సిఎం సహాయనిధి చెక్కును అందిస్తున్న ఆదినారాయణ

పేదలకు వరం సిఎం సహాయనిధి

ప్రజాశక్తి-ములకలచేరువు

ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరంలాంటిందని వేపూరి కోట సర్పంచ్ సునీత సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. ఇటీవల ప్రమాదంలో వేపూరికోట పంచాయతీ, పెద్దపల్లికి చెందిన ఆదినారాయణ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారని అన్నారు. ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారక నాథ్‌రెడ్డి సహకారంతో సహాయనిధి నుంచి రూ.2.70లక్షల చెక్కును అందించినట్లు తెలిపారు.కార్యక్రమంలో సర్పంచ్ సునీత సుదర్శన్‌రెడ్డి, వైసిపి నాయకులు మల్లికార్జున్‌రెడ్డి, భయ్యారెడ్డి, సచివాలయ సెక్రటరీ సుకన్య పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

ప్రజాశక్తి-తంబళ్లపల్లె

మండలంలోని కుక్కరాజుపల్లి, రెడ్డికోటపల్లెల్లోవికషిత్ భారత్ సంకల్పయాత్ర నిర్వహించారు. సర్పంచ్‌లు రామ్‌రాజ్, నాగమణి అధికారులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు వివరించారు. పథకాలకు సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలని కోరారు. లబ్ధిదారులకు గ్యాస్‌స్టవ్ పంపిణీ చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికాభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో సింగల్ విండో చైర్మన్ భార్గవ్ రెడ్డి, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ నారాయణరెడ్డిపాల్గొన్నారు.

ఘనంగా ఆనంద్ జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-రామసముద్రం

మండల కేంద్రంలో వైసిపి మాజీ ఎంపిటిసి విఆర్‌పిఎస్ మండల అధ్యక్షులు దొడ్డిపల్లి ఆనంద్ జన్మదిన వేడుకలను అభిమానులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ అడుగుజాడల్లో నడుస్తూ తనవంతు కృషితో మండల ప్రజలకు తోడుగా ఉంటానని అన్నారు. మండల అభివృద్ధికి తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని, నాయకులు సహకారంతో ముందుకు వెళ్తానని తెలిపారు. తన 45 వ పుట్టినరోజు వేడుకలు తన అభిమానుల మధ్యలో జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో సిహెచ్. ప్రకాష్, ఎంపిటిసి రెడ్డెప్ప, గెవన్న, మహబూబ్‌బాషా, కత్తి వాలెప్ప, అంబరీష్, కృష్ణ, బసప్ప, కేశవ, చలపతి, చిన్నరెడ్డెప్ప, మునిరాం, భాస్కర, శివ, కొమ్ము నారాయణస్వామి, సుబ్బన్న, రమణప్ప, రఫీ పాల్గొన్నారు.


ఆనంద్‌కు కేకు తినిపిస్తున్న నాయకులు


సర్పంచ్‌లకు వీధి విద్యుత్ దీపాలను అందిస్తున్న ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు

సర్పంచ్‌లకు విద్యుద్దీపాలు పంపిణీ

ప్రజాశక్తి-రైల్వేకోడూరు

స్థానిక ఎంపిడిఒ కార్యాలయ ఆవరణలో కోడూరు మండల గ్రామపంచాయతీ సర్పంచ్‌లకు విద్యుత్ వీధి దీపాలను ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు, వైస్ ఎంపిపి రామిరెడ్డి ధ్వజారెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి గ్రామపంచాయతీలో రానున్న సంక్రాంతి పండుగ సందర్భంగా వీధులలో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేసేందుకుగాను ప్రభుత్వం ఎల్ఇడి వీధిలైట్లు సర్పంచ్‌లకు అందిస్తున్నామని తెలిపారు. సర్పంచ్‌లు ఆయా గ్రామ పంచాయతీలలో వీధి లైట్లు ఏర్పాటు చేయాలని అన్నారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ సుకుమార్‌రెడ్డి, జడ్‌పిటిసి రత్నమ్మ, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.


పారిశుధ్య పనులను పరిశీలిస్తున్న సర్పంచ్ శ్రీనివాసులరెడ్డి

ఆదర్శ పంచాయతీగా తీర్చి దిద్దుతాం

ప్రజాశక్తి-పుల్లంపేట

పుల్లంపేట పంచాయతీని ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని సర్పంచ్ ఆకేపాటి శ్రీనివాసులురెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పంచాయతీ పరిధిలో పారిశుధ్య పనులు చేపట్టారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పారిశుధ్య నిర్వహణ కార్యక్రమాలు నిర్వహించడంతోపాటు చెత్తను తొలగించడం, వీధులలో బ్లీచింగ్ పౌడర్, సున్నం చెల్లించడం, మురుగునీరు నిల్వలేకుండా తగు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పారిశుధ్యపనులను వేగవంతం చేశామని చెప్పారు. స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ నిర్మించాలన్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఆశయాలకు అనుగుణంగా పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేకమైన దృష్టి సారించినట్లు తెలిపారు. ప్రజలం దరూ ఆరోగ్యంగా ఉన్నప్పుడే అన్ని రంగాలలో అభివృద్ధిని సాధించగలుగుతారని అన్నారు. ప్రజలు కూడా ఇంటితో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. మురుగు, నీటి నిల్వలు లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకో వాలని అన్నారు. గ్రామాలు అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలని, పచ్చదనం, పరిశుభ్రతపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పెంచలయ్య, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.


జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన పఠాన్ షబీనాతో ఉపాధ్యాయులు

జాతీయ స్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు షబీనా

ప్రజాశక్తి- కలకడ

జాతీయస్థాయి హ్యాండ్‌బాల్ పోటీలకు కోన విద్యార్థి షబీనా ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంగల్‌రాయుడు తెలిపారు. బిఎన్ కండ్రిగలో జరిగిన జిల్లాస్థాయి అండర్-17 విభాగంలో హ్యాండ్‌బాల్ పోటీల్లో సత్తాచాటి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైందన్నారు.తెనాలిలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొని జాతీయస్థాయి పోటీలకు ఎంపిక కావడంతో సంతోషకరమన్నారు. ఈనెల 15 నుంచి మధ్యప్రదేశ్ లోని సుజల్‌పూర్‌లో జరిగే పోటీలలో తన సత్తా చూపనుందని అన్నారు. కోన ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుచున్న షబీనా జాతీయస్థాయి హ్యాండ్ బాల్ పోటీలకు ఎంపీ కావడం పట్ల పీడీ ఝాన్సీరాణి, ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శివారెడ్డి, మహేశ్వరి, రమేష్ కుమార్‌రెడ్డి, నౌషాబేగం, సైరాబాను, షౌకత్‌అలీ పాల్గొన్నారు.

రగ్బీ పోటీలకు టంగుటూరు విద్యార్థి..

నందలూరు : మండలంలోని టంగుటూరు జడ్‌పి ఉన్నత పాఠశాలలో తొమ్మిదవ తరగతి చదువుతున్న విద్యార్థి జి.దిలీప్ కుమార్ రగ్బీ గేమ్‌లో అండర్-14 విభాగంలో జాతీయస్థాయికి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, ఫిజికల్ డైరెక్టర్. పి.గణేష్‌బాబు పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక పాఠశాలలో ఎంపికైన విద్యార్థికి అభినందన సభా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రగ్బి గేమ్‌లో అండర్-14 విభాగంలో తమ విద్యార్థి దిలీప్ కుమార్ జిల్లాస్థాయిలో ఉత్తమ ప్రదర్శన కనపరిచి, రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారని అన్నారు. రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ప్రదర్శన కనపరచి జాతీయస్థాయిలో కూడా భువనేశ్వర్ వెళ్లి ఆడటం జరిగిందన్నారు. తమ విద్యార్థి జాతీయస్థాయిలో రాణించడం పాఠశాలకే కాకుండా మండలానికి ఎంతో గర్వకాంణమని అన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ చాంద్ భాషా, ఉపాధ్యాయులు రమేష్‌బాబు, మస్తానయ్య, లక్ష్మీనారాయణరెడ్డి, రజియాబేగం, శశికళ, మోహన్‌రాజు,నాగార్జున, బాదుల్లా, యాసిన్, విద్యార్థులు పాల్గొన్నారు.

క్రైం కార్నర్

ఎనిమిది మంది పేకాట రాయుళ్లు అరెస్టు

ప్రజాశక్తి-కలకడ

పేకాట ఆడుతున్న ఎనిమిది మందిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ తిప్పే స్వామి తెలిపారు. మండలంలోని బాలయ్య గారిపల్లి పంచాయతీ నాయని వారిపల్లి సమీపంలో వేప చెట్టు కింద పేకాట ఆడుతున్నట్టు సమాచారం రావడంతో తన సిబ్బందితో దాడులు నిర్వహించినట్లు తెలిపారు.ఈ దాడులలో ఎనిమిది మంది కలిసి పేకాట ఆడుతుండగా అదుపులోకి తీసుకొని వారి నుంచి రూ.36,830లు నగదును స్వాధీనం చేసుకొని అరెస్టు చేసినట్లు తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని అన్నారు. దాడులలో హెచ్‌సి హరిబాబు, రమేష్‌కుమార్, పోలీస్ సిబ్బంది రమేష్, తాతయ్య ,యూనస్,హెూంగార్డు నాగిరెడ్డి, డ్రైవర్ రమేష్‌బాబు ఉన్నట్లు తెలిపారు.


పేకాటరాయుళ్ల అరెస్టును చూపుతున్న పోలీసులు